# “కాలువ కట్ట గిరిజన “నిర్వాసితులకు”జనసేన పార్టీ అండదండలు







## రియల్టర్లఆటలు సాగనీయం

## గిరిజనులకు ధైర్యం చెప్పిన “బొబ్బేపల్లి”

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం మే8

వరిగొండ గమల్లపాలెం కృష్ణపట్నం కాలువ గట్టుపై నివాసముంటున్న గిరిజనులకు జనసేన పార్టీ తమ అండదండలు అందిస్తామని హామీ ఇచ్చారు. దీనికి సంబంధించిన వివరా లివి. మండలంలోని వరిగొండ గమల్ల పాలెం కృష్ణపట్నం కాలువ గట్టుపై గిరిజనులు నివాసం చేస్తున్నారు ఇటీవల రియల్టర్లుఅధికార పార్టీఅండదండలతో దర్జాగా ప్రభుత్వ భూములను కలుపుకొని తమ వ్యాపారాలు చేసుకుంటున్నారు.ఈ క్రమంలో కాలువ గట్టుపై నివాసముంటున్న గిరిజనులను ఖాళీ చేసి వెళ్ళమని భయభ్రాంతులకు గురిచేస్తుండడంతో గిరిజనులు దిక్కుతోచని స్థితిలో ఎవరితో చెప్పుకోవాలో తెలియక బావురు మంటున్నారు

దీనిపైమీడియాలో కథనాలు రావడంతో స్పందించిన జనసేన పార్టీ సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయ నేత బొబ్బిలి పల్లి సురేష్ నాయుడు ఈ ప్రాంతాన్ని పరిశీలించి గిరిజనులకు తమ పార్టీ అండగా ఉంటుందనిరియల్టర్లఆటలు సాగనివ్వమని వారికి భరోసా కల్పించారుఈ విషయం సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దృష్టికి రానట్టు లేదనిఈ విషయంలోగిరిజన పక్షపాతి అయినఎమ్మెల్యే గిరిజనులకు అండగా ఉంటారని పేర్కొన్నారుగిరిజనులలో ధైర్యం కల్పించారు.జనసేన పార్టీ కేవలం పరిశీలనతో సరిపెట్టుకోకుండా గిరిజనులను ఎమ్మెల్యే వద్దకు జిల్లా కలెక్టర్ వద్దకు స్వయంగా తీసుకొని వెళ్లి వారికి న్యాయం చేయాలన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.గిరిజనులను పరామర్శించిన వారిలో జనసేన పార్టీ నేతలు రహీం బోలా అశోక్ డి సుమన్ కావలి మస్తాన్ సందూరు శ్రీహరిఉన్నారు

# నెల్లూరుకోర్టుకు హాజరైన మాజీ మంత్రి కాకాణి





నెల్లూరు స్వర్ణ సాగరం మే 8

మాజీ మంత్రి వైఎస్ఆర్సిపి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన రెడ్డి శుక్రవారం సాయంత్రం2017 లో మాజీ మంత్రి సర్వే పల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తనపైకేసుమోపిన సందర్భంగా విచారణకు న్యాయవాదుల సమక్షం లో నాలుగవ అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టుకు హాజరై నారు.ఈ కేసునుతదుపరి విచారణ నిమిత్తంశాసనసభ్యులు పార్ల మెంటు సభ్యులకుచెందిన ప్రత్యేక న్యాయస్థానానికిబదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు

# కిశోరి వికాసం సమ్మర్ సెషన్-3.

## కౌమార దశలో ఆరోగ్యపై బాలికలకు అవగాహన.



కనిగిరి స్వర్ణ సాగరం మే 08

కిశోరి వికాస సమ్మర్ సెషన్ – 3 కార్యక్రమం అంగన్వాడి టీచర్ దీపిక ఆధ్వర్యంలో శుక్రవారం కనిగిరి మండలం చాకిరాలలోని అంగన్వాడి కేంద్రంలో విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కౌమార దశలోని బాలికలకు అనీమియా వంటి ఇతర ఆరోగ్యం సమస్యలపై అవగాహన కల్పించారు. 45 నిమిషాల పాటు సాగిన ఈ సెషన్‌లో 11 నుంచి 18 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలికలకు రక్తహీనత సమస్యపై అవగాహన కల్పించారు. శరీరంలో హిమోగ్లోబిన్ తగ్గడం వల్ల కలిగే సమస్యలు, లక్షణాలు, నివారణ చర్యలును వివరించారు. ముఖ్యంగా అలసట, తలనొప్పి, నీరసం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలను గుర్తించాలని సూచించారు. అలాగే ఆకుకూరలు, పప్పుధాన్యాలు, గుడ్లు, జొన్నలు, రాగులు వంటి ఐరన్ పుష్కలంగా ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని తెలిపారు. ఐఎఫ్ఏ మాత్రల వినియోగం, వ్యక్తిగత పరిశుభ్రత, సమతుల ఆహారం ప్రాముఖ్యత పై బాలికలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం వల్ల బాలికల్లో ఆరోగ్యంపై చైతన్యం పెంపొందించడమే లక్ష్యమని అంగన్వాడి టీచర్ దీపిక అన్నారు.

## కిశోరి వికాసం 2026 వేసవి సెలవుల శిక్షణ కార్యక్రమం



కనిగిరి స్వర్ణ సాగరం మే 08

కనిగిరి మండలం చిన అలవలపాడు ప్రాథమిక పాఠశాలలో” కిశోరి వికాసం –20 26 “వేసవి సెలవుల శిక్షణా కార్యక్రమం ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎం వి ఎస్. పార్వతి ఆధ్వర్యంలో నిర్వహించబడినది. కౌమార బాల బాలికలను ఉద్దేశించి విద్య ఆవశ్యకతపై పార్వతి మాట్లాడుతూ విద్య మానవ జీవితంలో అత్యంత కీలకమైన అంశమని, వ్యక్తిగత వికాసానికి ,సమాజ అభివృద్ధికి ,సృజనాత్మకు మరియు మంచి నడవడికకు, ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడానికి, దేశ ప్రగతికి విద్య అత్యంత ఆవశ్యకమని అన్నారు. బాలబాలికలందరూ పాఠశాల విద్యను అభ్యసించాలని, బాల్యవివాహాలను నిర్మూలించాలని అన్నారు. బాల్యవివాహ నిరోధక చట్టం, పోషకాహారం ,ఆరోగ్యం పరిశుభ్రత , కమ్యూనికేషన్ పై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమం మే 1 నుండి జూన్ 11 వరకు అన్ని కేంద్రాలలో నిర్వహించబడతాయని అన్నారు .తదుపరి గ్రామంలో కిశోరి వికాసం అవగాహన ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించిరి .కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త ఎం. జ్యోతి గ్రామంలోని కౌమార బాలబాలికలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# శ్రీ అంకమ్మ తల్లి పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కిలివేటి.

## హాజరైనా మాజీ ఎమ్మెల్యే కిలివేటి మరియు వైసీపీ సీనియర్ నేతలు.



స్వర్ణ సాగరం (నాయుడుపేట) మే 08.

తిరుపతి జిల్లా నాయుడుపేట మండలం చిగురుపాడు గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నెలవల రవి, నాయుడుపేట మండల పరిషత్ మాజీ వైస్ ఎంపీపీ మమత దంపతుల ఆధ్వర్యంలో చిగురుపాడులోనీ అంకమ్మ తల్లికి పొంగళ్ళు పెట్టి,ప్రత్యేక పూజలు నిర్వహించారు.శుక్రవారం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలకు హాజరయ్యారు..చిగురుపాడుకు విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి తిరుపతి,నెల్లూరు జిల్లాల ఉపాధ్యక్షులు తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి,నాయుడుపేట మాజీ ఏఎంసి చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి,నాయుడుపేట మండలం అధ్యక్షులు ఒట్టూరు కిషోర్ యాదవ్,మాజీ ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి, సూళ్లూరుపేట మాజీ ఎంపీపీ అల్లూరు అనిల్ రెడ్డి,డీసీఎంఎస్ జిల్లా మాజీ డైరెక్టర్ జెట్టి వేణు యాదవ్,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కట్టా భవాని శంకర్ రెడ్డి,మున్సిపల్ మాజీ కౌన్సిలర్ షేక్ షబీర్ భాష, మాజీ పోలేరమ్మ ఆలయ చైర్మన్ గంధవల్లి సిద్దయ్య,ఇంకా పలువురు నాయకులను రవి మమత దంపతులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు.అనంతరంఅంకమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించిన తర్వాత రవి – మమత ఇచ్చిన ప్రత్యేక విందులో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య కూడా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు..ఈ క్రమంలో ఎన్నికల తరువాత చిగురుపాడుకుమాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య రాకతో ఒక్కసారిగా చిగురుపాడులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువకులు కార్యకర్తల్లో వక నూతన ఉత్సాహం ఊపందుకుంది..

# నాయుడుపేటలో శనివారం విద్యుత్ అంతరాయం.

## విద్యుత్ శాఖ ఏఈలు శివశంకర్, హరికృష్ణ..



స్వర్ణ సాగరం (నాయుడుపేట)మే08

తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంతో పాటు,నాయుడుపేట రూరల్ ప్రాంతాల్లో శనివారం 33/11కేవీ సబ్స్టేషన్ మరమ్మ త్తుల నిమిత్తం ఉదయం 09 :00 గంటల నుండి 12:00 గంటల వరకు విద్యుత్తు అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏఈ లు ఎన్.శివశంకర్,సి.హెచ్.హరికృష్ణ ఒక సంయుక్త ప్రకటనలో తెలియజేశారు. నాయు డుపేట పట్టణంలోని లోతువానిగుంట, ఎల్ఐ సాగరం, బీడీ కాలనీ,భూపయ్య కాలనీ,అగ్రహార పేట,పిచ్చిరెడ్డి తోపు,అమరా గార్డెన్,చంద్రమౌళి నగర్,పిచ్చిరెడ్డి తోపు,విజయ గణపతి టెంపుల్ ప్రాంతం,టీచర్స్ కాలనీ,బాలాజీ గార్డెన్,బాలాజీ గ్రీన్ సిటీ,గాంధీ మందిరం,జైహింద్ కాలనీ,గరిడి వీధి,కోళ్ల ఫారం, ఆవని హోమ్స్,కాళహస్తి బైపాస్ రోడ్,హెచ్ పి పెట్రోల్ బంక్,రాజగోపాలపురం,శ్రీరామ్ నగర్,అశోక్ నగర్,విన్నమాల గేట్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడనని తెలియజేశారు.అలాగే నాయుడుపేట మండలంలోని కోనేటి రాజుపాలెం లో ఉదయం 9 గంటల నుండి 1:00 వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుం దని వారు తెలియజేశారు.ప్రజలు,విద్యుత్ వినియోగదారులు తమ శాఖ సిబ్బందికి సహకరించగలరని వారు కోరారు.

తిరుపతి

చిత్తూరు నెల్లూరు అనంతపురం

విలేకరులు కావలెను

సంప్రదించండి : 9440352036

# నరుకూరులో ఎన్రోల్మెంట్ డ్రైవ్ ప్రభుత్వ బడిలో ముగ్గురు చేరిక



తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం మే 8

మండలంలోని నరుకూరు గ్రామంలో శుక్రవారం బడి పిలుస్తుంది కార్యక్రమం లో భాగంగా ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహించారు. ప్రైవేట్ పాఠశాలలకు పోవు విద్యార్థులు ముగ్గురిని వాళ్ళ తల్లితండ్రుల కోరికపై అడ్మిషన్ చేసుకోవడం జరిగింది.ఈ ఎన్రోల్మెంట్ డ్రైవ్ లో ఎం ఈ ఓ 1 ఎస్ వేణుగోపాలరెడ్డి పాఠశాల ఉపాధ్యాయులు, సి ఆర్ పి లు,అంగన్వాడీ ఇన్స్ట్రక్టర్లు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు

# తాల్వాయిపాడులో శ్రీ వేణుగోపాల స్వామి నూతన విగ్రహా ప్రతిష్ఠ.

## ప్రత్యేక పూజలు నిర్వహించినా ఎం.సి చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్.



స్వర్ణ సాగరం (నాయుడుపేట)మే 08.

తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం తాల్వాయిపాడు గ్రామంలో శుక్రవారం అత్యంత వైభవంగా శ్రీ వేణుగోపాల స్వామి నూతన విగ్రహాన్ని ప్రతిష్టించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సూళ్లూరుపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి,నాయుడుపేట ఏ.ఎం.సి చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ స్వామి వారికి పూజలు చేసి మొక్కలు తీర్చుకున్నారు.అనంతరం ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు చేసి ఆయనను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఉయ్యాల ప్రవీణ్ మాట్లాడుతూ గ్రామాల్లో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ప్రజల మధ్య ఐక్యత,ప్రశాంతత నెలకొంటాయని పేర్కొన్నారు.శ్రీ వేణుగోపాల స్వామి వారి కృపాకటాక్షాలు సూళ్లూరుపేట నియోజకవర్గ ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆయన మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నాయుడుపేట ఏఎంసి వైస్ చైర్మన్ కిలారి గోపాలకృష్ణ,కుంపటి శ్రీను,పలువురు నాయకులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# డిసిసిబి చైర్మన్ ను సన్మానించిన మండల నేతలు.



స్వర్ణసాగరం.రామకుప్పం మే 8,

చిత్తూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ అమాస రాజశేఖర్ రెడ్డిని శుక్రవారం రామకుప్పం మండలం తెలుగుదేశం పార్టీ ముఖ్య నేతలు మర్యాదపూర్వకంగా సన్మానం నిర్వహించారు ఈ సందర్భంగా రామకుప్పం మండల కేంద్రంలో గల సింగల్ విండో బ్యాంకు ద్వారా ఇచ్చే రుణాల రుణ పరిమితిని పెంచాలని అలాగే అదనపు భవన నిర్మాణం కొరకు అనుమతులు నిధులు మంజూరు చేయాలని కోరారు. ముఖ్యంగా రామ కుప్పం మండలంలో అత్యధికంగా చిన్నా సన్నకారు రైతులు ఉన్నారని దీనిని దృష్టిలో ఉంచుకొని రైతులకు కావలసిన ఎరువులు విత్తనాలు మరియు మందులను సబ్సిడీ ధరలతో అందివ్వడమే కాకుండా సహకార సంస్థ ద్వారా వారిని ఆదుకోవడానికి సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ డైరెక్టర్, మాజీ జెడ్పిటిసి సభ్యుడు మునస్వామి, రామకుప్పం సింగల్ విండో చైర్మన్, మాజీ సర్పంచ్ మహమ్మద్ రఫీ, రెస్కో డైరెక్టర్ మనోహర్, యూనిట్ ఇంచార్జ్ గజేంద్ర, మణేంద్రం పంచాయతీ పార్టీ అధ్యక్షుడు నాగరాజు, ముఖ్య నేతలు బాబు, పెద్దూరు వేణు తదితరులు పాల్గొన్నారు.

# గణనాధుని హుండీ లెక్కింపు



కాణిపాకం స్వర్ణ సాగరం మే 8

కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి హుండీ లెక్కింపు .కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి హుండీ లెక్కింపు ద్వారా 22 రోజులకు రాబడిన ఆదాయం 1,58,76,947 రూపాయలు,బంగారం 31.గ్రాములు వెండి 1. కిలో 20. గ్రాములు,గో సంరక్షణ హుండీ ద్వారా 19,180 రూపాయలు.నిత్య అన్నదానం హుండీ ద్వారా 1,43,720 రూపాయలు.ఫారిన్ కరెన్సీ యు ఎస్ ఏ 364. డాలర్స్ .ఆస్ట్రేలియా 500.డాలర్స్ .కెనడా 20. డాలర్స్. ఇంగ్లాండు 10. పౌండ్స్ . యూఏఈ70, ధీరమ్స్ . సింగపూర్ 52.డాలర్స్ .మలేషియా 1. రింగ్గిట్స్.ఆదాయం వచ్చినట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి పెంచల కిషోర్ తెలిపారు, ఈ హుండీ లెక్కింపులో పాల్గొన్నవారు, దేవస్థానం చైర్మన్ మణి నాయుడు , ట్రస్ట్ బోర్డ్ మెంబర్ నాగరాజు నాయుడు, డిఈఓ సాగర్ బాబు, చిత్తూరు అసిస్టెంట్ కమిషనర్ చిట్టెమ్మ, ఏఈఓలు ఎస్వి కృష్ణారెడ్డి, హరిమాధవరెడ్డి, ప్రసాద్, ధనంజయ, సిఎఫ్ఓ నాగేశ్వరరావు, పర్యవేక్షకులు కోదండపాణి, శ్రీధర్ బాబు, బాలరంగస్వామి, దేవస్థానం సిబ్బంది, సేవకులు, యూనియన్ బ్యాంక్ కాణిపాకం శాఖ, సేవకులు, తదితరులు పాల్గొన్నారు.

# గుడిమల్లం శ్రీ పరమేశ్వర స్వామి దేవస్థానాన్ని సందర్శించిన జనసేన రాష్ట్ర నాయకులు



స్వర్ణ సాగరం కె వి బి పురం:

జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు ఎస్సీ మాల కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పెద్దపూడి విజయ్ కుమార్ , రాష్ట్ర ప్రోగ్రామ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పవన్ బాలాజీ గుడిమల్లం గ్రామంలోని ఆనందవల్లి సమేత పరమేశ్వర స్వామి వారి దేవస్థానాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా సత్యవేడు నియోజకవర్గ జనసేన పార్టీ కే.వీ.బీ.పురం మండల అధ్యక్షులు వి. థామస్ ఆధ్వర్యంలో స్థానిక నాయకులు సతీష్, విజయ్ కుమార్, నరేష్, రాజేష్, విజయ్, సందీప్ మరియు నాగలాపురం నాయకులు మోహన్ బాబు, రాజేశ్వరన్, సాయి, దేవ తదితరులు వారికి స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు.దేవస్థాన సందర్శన అనంతరం జరిగిన సమావేశంలో జనసేన పార్టీ బలోపేతం, సత్యవేడు నియోజకవర్గంలో పార్టీ కార్యకలాపాల విస్తరణ, క్షేత్రస్థాయి సమస్యలపై చర్చించారు. రాష్ట్ర నాయకులు పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తూ, ప్రజా సమస్యలపై పోరాడాలని, పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

## కిషోరి వికాసం సమ్మర్ క్యాంప్ పై పిల్లలకు అవగాహన కార్యక్రమం



బంగారుపాలెం.స్వర్ణసాగరం. మే 8

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాలెం మండల పరిధిలోని తుంబకుప్పం సచివాలయం నందు కిషోరి వికాసం సమ్మర్ క్యాంపు కార్యక్రమం మండల సిడిపిఓ వినిత శ్రీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సూపర్వైజర్ పామీద బేగం మాట్లాడుతూ, కిషోరి పిల్లలకు అనిమీయ గురించి అవగాహన కల్పించడం జరిగింది. పిల్లలు మంచిగా ఎలా నడుచుకోవాలి అనే దానిపై పిల్లలను ఉద్దేశించి ప్రసంగించారు. చెడు ప్రవర్తనలకు అలవాటు కాకూడదని పిల్లలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం శ్యామల, అంగన్వాడి వర్కర్స్ సుజనకుమారి, విమల, అమృత,హేమ, మమత మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

# విద్యుత్అంతరాయం వినియోగదారులు సహకరించండి

## రేస్కో వైస్ చైర్మన్ విశ్వనాథ్

స్వర్ణ సాగరం.రామకుప్పం మే 8

కుప్పం నియోజకవర్గ రెస్కో వైస్ చైర్మన్ విశ్వనాథ్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ 33/11 కె.వి విద్యుత్ సబ్ స్టేషన్ నందు పిడి యాడికల్ మరమ్మత్తు కొరకు కుప్పం గుడిపల్లి శాంతిపురం మండలాల్లో మండలాలు కుప్పం మరియు వీకోట మండలాల్లో ఉదయం 9 నుండి 12 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని కావున వినియోగదారులు సహకరించాలని ఈ సమావేశంలో కోరారు

# అనుమతులు లేకుండా లే ఔట్స్ వేచినట్లయితే కఠిన చర్యలు తప్పవు





## కమిషనర్ పర్వతనేని శ్రీధర్

కనిగిరి స్వర్ణ సాగరం మే 08

కనిగిరి పురపాలక సంఘము పరిధిలోని ప్రజలకు తెలియజేయునది ఏమనగా, పురపాలకసంఘం పరిధి లో అధికారుల అనుమతులు పొందకుండా అనధికారిక లేఔట్లు అభివృద్ధి చేసి ప్లాట్లు విక్రయిస్తున్నట్లు గమనించబడినది.కావున ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ అనధికారిక లేఔట్లలో ప్లాట్లు కొనుగోలు చేయరాదని సూచించడమైనది. ప్లాట్లు కొనుగోలు చేయుటకు ముందు సంబంధిత లేఔట్కు డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ (ఋజూ), ఆంధ్రప్రదేశ్ మరియు కనిగిరి పురపాలక సంఘము నుండి తగిన అనుమతులు పొందినదా లేదా అని తప్పనిసరిగా పరిశీలించవలెను.అదేవిధంగా, కనిగిరి పురపాలక సంఘ పరిధిలో లేఔట్లు అభివృద్ధి చేయదలచిన రియల్టర్లు, డెవలపర్లు మరియు భూ యజమానులు సంబంధిత అధికారులైన డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ (ఋజూ), ఆంధ్రప్రదేశ్ మరియు కనిగిరి పురపాలక సంఘము నుండి ముందస్తు అనుమతులు పొందిన తరువాత మాత్రమే లేఔట్ అభివృద్ధి చేయవలెను మరియు ప్లాట్లు విక్రయించవలెను.అనుమతులు లేకుండా అనధికారిక లేఔట్లు అభివృద్ధి చేయుట లేదా ప్లాట్లు విక్రయించుట జరిగితే, సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడును.లేఔట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (ూ=ూ) పరిధిలోకి రాని లేఔట్లలో ప్రజలు ప్లాట్లు కొనుగోలు చేయరాదని, లేనిపక్షంలో భవిష్యత్తులో మోసపోయే అవకాశం ఉండునని ప్రజలకు హెచ్చరించడమైనది.అదేవిధంగా, కనిగిరి పురపాలక సంఘ పరిధిలో భవన నిర్మాణాలు చేపట్టే యజమానులు ముందస్తుగా పురపాలక సంఘము నుండి భవన నిర్మాణ అనుమతి పొందవలెను. అనుమతులు లేకుండా భవన నిర్మాణాలు చేపట్టిన యెడల మున్సిపల్ చట్టాల ప్రకారం కూల్చివేత సహా తగిన చర్యలు తీసుకోబడును.కావున ప్రజలందరూ కనిగిరి పురపాలక సంఘముతో సహకరించి, అనుమతులు పొందిన లేఔట్లు మరియు చట్టబద్ధమైన భవన నిర్మాణాలనే చేపట్టవలసిందిగా కోరడమైనది.

# చీకూరిపల్లెలో మహాభారత యజ్ఞంలో భాగంగాఎనిమిదవ రోజు అర్జునుని తపస్సు





బంగారుపాలెం.స్వర్ణసాగరం. మే 8

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాలెం మండల పరిధిలోని చీకూరిపల్లి గ్రామం నందు గ్రామస్తులు మహాభారత యజ్ఞంలో భాగంగా అర్జునుని తపస్సు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం అర్జున తపస్సులో భాగంగా పూజ కార్యక్రమాలు నిర్వహించి అర్జునుడు తవుసుమాను ఎక్కేటప్పుడు మెట్టు మెట్టుకు పాటలు పాడుతూ భక్తులను ఆకర్షిస్తూ తవసు మానును ఎక్కేటప్పుడ్డు సంతానం పిల్లలు లేనివారు అర్జునుడు తపస్సుమాను నుండి విసిరే బొరుగులు పూలు కోసం సంతానం లేనివారు కొంగుపట్టి సంతానం కోసం మ్రొక్కులు మ్రొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరుపల్లి, కాటప్ప గారిపల్లి, కేజీ సత్రం, పామినివాండ్ల ఊరు,చీకురుపల్లి,సిఆర్ కాలనీ గ్రామస్థులు, యువత,మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బంగారుపాళ్యం మండలంలో అటవీశాఖ అభ్యంతరాలపై మూడు రహదారులు ఏర్పాటుపై పరిశీలించిన

## అటవీశాఖ అధికారులు మరియు టీడీపి నాయకులు

బంగారుపాళ్యం.స్వర్ణసాగరం. మే 8



చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల పరిధిలో అటవీ భూభాగంలో ఉన్న మూడు రోడ్ల తారు రోడ్డు నిర్మాణ పనులకు సంబంధించి నెలకొన్న సమస్యలపై అధికారులు గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించారు. కేమ్ కండిగ (కంతల చెరువు) వరకు ఉన్న =డదీ రోడ్డు, బంగారు పాళ్యం--కొదలమడుగు పంచాయతీరాజ్ రోడ్డు, తుంబపాలెం ఎస్ టీ కాలనీ నుంచి దేవళంపేట ఎస్ టీ కాలనీ వరకు ఉన్న పిఐ యు రోడ్లలో కొంత భాగం అటవీ భూభాగంలో ఉండటంతో తారు రోడ్డు నిర్మాణాలకు అడవి శాఖ అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే.ఈ సమస్యలను మండల పార్టీ గౌరవ అధ్య క్షులు ఎన్. పి.ధరణి ప్రసాద్ ఇటీవల చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ దృష్టికి తీసుకెళ్లగా, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్కు నివేదిక సమర్పించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు ఎన్. పి జయప్రకాష్, ఎన్. పి.ధరణి ప్రసాద్ ఆధ్వర్యంలో ట్రైబల్ వెల్ఫేర్ అధికారి శ్రీనివాస మూర్తి, అటవీ శాఖ అధికారులు, ఎఫ్ ఎస్ ఓ మోహన్ మురళి, బీట్ ఆఫీసర్ శంకర్, =డదీ డి ఇ ఇ శీధనలక్ష్మి, ఏ ఈ ఆదికేశవులు తదితరులు రోడ్లను పరిశీలించారు. అధికారులు మాట్లాడుతూ త్వం లోనే సంబంధిత ఉన్నతాధికా రుల కు నివేదికలు పంపించి తారు రోడ్డు నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేయించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కా ర్యక్రమంలో జిల్లా టిడిపి మాజీ ప్ర ధాన కార్యదర్శి కోదండ యాదవ్,మండల ప్రధాన కార్యదర్శి జనా ర్ధన్ గౌడ్,రైతు అధ్యక్షులు గజేంద్ర, యూనిట్ ఇంచార్జ్లు శీను, రాగిమానుపెంట బాలకృష్ణ నాయుడు ,మాజీ సింగిల్ విండో అధ్యక్షులు నాగరాజు, క్లస్టర్ ఇంచార్జ్ రమేష్, కేఎం కండిగ టిడిపి నాయకులు రామ్మూర్తి నాయుడు,నటరాజ,భూపతి, సుబ్రహ్మణ్యం, ఢిల్లీ బాబు, రిషికేశవులు,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పశు వైద్యశాల నిర్మాణానికి 25 లక్షల.. నిర్మాణ పనులు పరిశీలిన



బంగారుపాలెం.స్వర్ణసాగరం. మే 8

బంగారుపాలెం మండల పరిధిలోని రాగిమానిపెంట గ్రామంలో 25 లక్షల అంచనా తో ప్రభుత్వ పశు వైద్య శాల నిర్మాణ పనులను శుక్రవారం మండల గౌరవ అధ్యక్షులు ఎన్ పి జయ ప్రకాష్ నాయుడు,మండల అధ్య క్షుడు ఎన్ పి ధరణి ప్రసాద్ లు పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్మాణ పనులు నాణ్యతతో త్వరగా పూర్తిచేయాలని కాంట్రాక్టర్ బాలకృష్ణ కు సూచించారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు జిల్లా తెలుగుదేశం పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, పార్టీ ప్రధాన కార్యదర్శి జనార్ధన్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు రాధాకృష్ణ నాయుడు, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు నాగరాజు నాయుడు, యూనిట్ ఇంచార్జ్ శీను, టిడిపి నాయకులు రామ్మూర్తి నాయుడు తదితరులు పాల్గొన్నారు

# బాల్య వివాహాలను నిర్మూలిద్దాం..

– సిడిపివో శోభ రాణి



శ్రీ రంగరాజపురం: స్వర్ణసాగరం : మే 8 :

కిషోర్ వికాస్ కార్యక్రమాలతో ఆత్మస్థైర్యం పెంపొందించుకోవడానికి అలాగే అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా మెలగడానికి అవకాశం ఏర్పడుతుందని తెలిపారు. సిడిపిఓ ఆధ్వర్యంలో తయ్యూరు కటికపల్లి సచివాలయ పరిధిలో అవగాహన కార్యక్రమాలు శుక్రవారం నిర్వహించారు. ఈ క్రమంలో అంగన్వాడి కేంద్రంలో పోషకాహారం లోపం నివారించడానికి, పోషకాహారం గురించి, బాల్య వివాహాలు నిర్మూలన, మాదకద్రవ్యాల నిషేధం , సెల్ ఫోన్ల వాడకం తగ్గించడం గురించి ముఖ్యంగా బాలురుతో పాటు బాలికలకు విద్య చాలా అవసరం వంటి అవగాహన కల్పించే అంశాల ద్వారా తల్లి దండ్రులకు, కిశోర బాలికలకు సూచించారు. సమ్మర్ లో పై పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్య క్రమంలో ఎమ్మెస్ కే , తల్లిదండ్రులు, కిషోరి బాలికలు, బాలురు,అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులకు పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ

## – ఎమ్మెల్యే సోమిరెడ్డి

మనుబోలు, స్వర్ణ సాగరం:





2023 సంవత్సరంలో రీ సర్వే పేరుతో అప్పటి వైకాపా ప్రభుత్వం దారుణాలకు పాల్పడిందని మాజీ మంత్రి సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆరోపించారు స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం సమావేశం మందిరంలో శుక్రవారం ప్రజాదర్బార్లో పాస్ పుస్తకాలు రైతులకు పంపిణీ చేసి అక్కడ జరిగిన సమావేశంలో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రసంగించారు. రీసర్వే పేరుతో పొలాలు స్థలాలు తారుమారు చేసిందని ఇప్పుడు తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత రెవెన్యూ శాఖలో 70% తప్పులు సరిచేయాల్సిన పరిస్థితి వచ్చిందని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి చెప్పారు. ఇప్పుడు మళ్లీ పట్టాదార్ పాస్ పుస్తకాలు ఎందుకు పంపిణీ చేయాల్సి వస్తుందో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వివరించారు. వైకాపా ప్రభుత్వంలో మన తాతలు తండ్రులు సంపాదించిన పొలానికి జగన్ రెడ్డి ఫోటో పెట్టుకున్నాడని గుర్తు చేశారు.వాటిని తొలగించి ప్రభుత్వ రాజముద్రతో మళ్ళీ పాస్ పుస్తకాలు ఇవ్వాల్సిన పరిస్థితి వచ్చిందని తెలిపారు పొదలకూరు మండలంలో పార్లపల్లి మహమదాపురం గ్రామాలలో 22ఏ పేరుతో భూములను వైకాపా ప్రభుత్వంలో అప్పటి మంత్రి గందరగోళం చేసి పెట్టాడని ఆరోపించారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇలాంటి వాటిపైన టోటల్గా సర్వే చేసి ఎవరైతే భూమిలో ఉండి సాగు చేసుకుంటున్నారో వాళ్లకు పాస్ పుస్తకాలు ఇచ్చే విధంగా నిర్ణయం తీసుకున్నాడు అని తెలిపారు. ఇలాంటి దారుణాలన్నీ అప్పటి వైకాపా ప్రభుత్వం చేసిందని విమర్శించారు పది లక్షల భూమి కొని 30 లక్షల రూపాయలు జగన్ ప్రభుత్వం మోసాలకు పాల్పడిజగనన్న కాలనీ పేరు అక్రమాలుకు పాల్పడారని ఆరోపించారు. జగన్ ప్రభుత్వం వల్ల పేదలు రైతులు ఇబ్బంది పడ్డారని గుర్తు చేశారు. అప్పటి వైకాపా ప్రభుత్వంలో డ్రిప్ ఇరిగేషన్ యాంత్రికరణ ఆపేశారని తెలిపారు తాను వ్యవసాయ మంత్రిగా ఉన్నప్పుడు రోటో వేటర్లు బట్టలుస్ప్రెయిర్లు. పట్టలు రైతు రథాలు పంపిణీ చేశానని తెలిపారు. తాను వ్యవసాయ మంత్రిగా ఉన్న సమయంలో 23,500 రైతు రథాలను పంపిణీ చేశానని అది ఒక చరిత్రని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి చెప్పుకొచ్చారు. వైకాపా ప్రభుత్వంలో మూడు దపాలు 6500 రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలో జమ చేస్తే మా ప్రభుత్వంలో 14,500 కేంద్ర ప్రభుత్వం ఇచ్చే 6500. రూ 20 వేల మొత్తం రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు సోమిరెడ్డి చెప్పారు రెండో పంట విషయంలో సోమిరెడ్డి జాగ్రత్తలు చెప్పారు . ఎలినివా ఎండల ప్రభావం తీవ్రంగా ఉంటుందని రైతులు జాగ్రత్తగా ఉండాలని గుర్తు చేశారు. ముందుగా ఎమ్మెల్యే సోమిరెడ్డి పార్టీ కార్యాలయానికి రాంగానే పార్టీ నాయకులు అధ్యక్షులు పచ్చిపాల రాంరెడ్డి ఆధ్వర్యంలో కొమ్మలపూడి టిడిపి నేత మన్నె మల భాస్కర్ రెడ్డి ఏ దామోదర్ రెడ్డి తెలుగు యువత అధ్యక్షులు శివుడు రాజా గౌడు మనుబోలు టౌన్ మాజీ అధ్యక్షులు సాని వెంకటరమణయ్య శాలువాలు కప్పి స్వాగతం పలికారు. ఈ ప్రజాదర్బార్లో గురివిందపూడి కొమ్మలపూడి చెరుకుమూడి గ్రామ రైతులకు ఎమ్మెల్యే పాస్ పుస్తకాలను పేరుపేరునరైతులు ను పిలిచి అందజేశారు. అదే సమయంలో ప్రజాదర్బార్లో వివిధ సమస్యల పైన అర్జీలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జలజాక్షి డిటి ప్రదీప్ కుమార్ మనుబోలు టిడిపి అధ్యక్షులు పొన్నూరు రామకృష్ణయ్య మనుబోలు నీటి సంఘ అధ్యక్షులుపచ్చి పాల రామిరెడ్డి. టిడిపి సీనియర్ నేతబొమ్మి సురేంద్ర. డిప్యూటీ ఎంపీడీవోలు గరుడయ్య శ్రీనివాసులు. హౌసింగ్ఏ ఈ శరత్ కుమార్. తెలుగుదేశం పార్టీ నాయకులు మన్నెమాల భాస్కర్ రెడ్డి మన్నెమాల సుధీర్ రెడ్డి చెన్నూరు సుధీర్ రెడ్డి సర్వేపల్లి శివకుమార్. మన్నెమాల శ్రీహరి రెడ్డి. నీటి సంఘం అధ్యక్షులు వెడిచర్ల వెంకటరమణారెడ్డి. బద్దె వోలు టిడిపి నేత శానంపూడి సురేందర్ రెడ్డి. జిల్లా కార్యదర్శి రాయపాటి కిరణ్ కుమార్. లక్ష్మీనరసింహపురం నీటి సంఘ అధ్యక్షులు కర్యావుల మధు నాయుడు కొలనకుదురు నీటి సంఘం అధ్యక్షులు కసిరెడ్డి సునీల్ రెడ్డి.మాజి సర్పంచ్ వెందోటి భాస్కర్ రెడ్డి.వీరంపల్లి టిడిపి నాయకులు రఘు రామయ్య దగ్గువోలు రామిరెడ్డి.అల్లా రెడ్డి రవి రెడ్డి. ఏళ్ల యానాధి నాయుడు. వర్ధంతి మస్తాన్ నాయుడు,చల్ల గిరి ప్రసాద్.వి. ఆర్. ఓ. లు. ఎస్. నాగార్జున రెడ్డి. గుణశేఖర్. బల్లి శ్రీనివాసులు సి. ఐ వెంకటరావు ఎస్ఐ శివ రాకేష్. తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా శ్రీ శ్రీనివాస కళ్యాణం





స్వర్ణసాగరం వాకాడు

బాలిరెడ్డిపాళెం గ్రామంలో వెలసియున్న శ్రీ పట్టాభి రామాలయం కేంద్రంగా నడపబడుతున్న శ్రీ సీతారామ ధార్మిక సేవాసంస్థ ఆధ్వర్యంలో వాకాడు మండలంలోని గంగన్నపాళెం గ్రామంలో లోక కళ్యాణార్థం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ శ్రీనివాస కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి వంజివాక రమణయ్య,రాధిక, సుబ్రహ్మణ్యం,సామ్రాజ్యం, శ్రీనివాసులు ,ప్రసూన,దంపతులు కన్యాదాతలుగా వ్యవహరించారు. తిరుపతి జిల్లా అర్చక సలహా మండలి సభ్యులు దీవి అనంతాచార్యులు శ్రీవైఖానస ఆగమోక్తంగా కళ్యాణ ఘట్టాలను వివరిస్తూ విష్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం,కంకణ ధారణ, వస్త్ర సమర్పణం,మాంగళ్య ధారణ, యజ్ఞోపవీత ధారణ, తలంబ్రాలు వంటి కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కళ్యాణం కొరకు ప్రత్యేకంగా తెప్పించిన సుమారు వంద కేజీల రకాలైన పుష్పాలతో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి శ్రీ పుష్పయాగం అరిసి నరేష్ శర్మ, కోన సాయిబాబు,సతీష్ శర్మ, లు అత్యంత వైభవంగా జరిపించారు. ఈ కళ్యాణం కొరకు విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదం వినియోగం అన్నప్రసాద వితరణ ఏర్పాట్లు చేశారు ఈ సందర్భంగా కోట గ్రామానికి చెందిన శాంతి నృత్యాలయం చిన్నారుల శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు, విద్వాన్ వరదవేంకట సుబ్రహ్మణ్య వినోద్ కుమార్ అన్నమాచార్య కీర్తనలు,అంకయ్య బృందం చే నాదస్వర కచేరి భక్తులను ఎంతగానో అలరింపచేశాయి. ఈ కార్యక్రమంలో పోలయ్య, సుబ్బయ్య,మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికులకు బస్సుల్లేవు...

# నీళ్ల క్యాన్లకు మాత్రం ప్రత్యేక సర్వీసా..?

### తిరుపతి రూట్‌లో బస్సుల కోసం ప్రజల పడిగాపులు
### గంటపాటు నీళ్ల క్యాన్లతో నిలిచిన ఆర్టీసీ బస్సు
### శ్రీకాళహస్తి డిపో అధికారుల తీరుపై విమర్శలు,

స్వర్ణసాగరం –శ్రీకాళహస్తి,





ప్రజలకు సేవలు అందించాల్సిన ఆర్టీసీ బస్సులు అధికారుల అవసరాలకే వినియోగిస్తున్నారన్న ఆరోపణలు శ్రీకాళహస్తి డిపోపై వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా ఉదయం వేళల్లో తిరుపతికి వెళ్లే బస్సులు అందుబాటులో లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతుండగా, అదే సమయంలో ఆర్టీసీ బస్సును నీళ్ల క్యాన్ల రవాణాకు వినియోగించడం చర్చనీయాంశమైంది.శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి 9 గంటల వరకు తిరుపతి రూట్‌లో సరిపడా బస్సులు లేక మహిళలు, విద్యార్థులు, ఉద్యోగులు, వృద్ధులు బస్టాండ్‌లోనే నిరీక్షించాల్సి వచ్చింది. బస్సులు ఎప్పుడు వస్తాయో తెలియక పలువురు ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేశారు. అత్యవసర పనులకు వెళ్లాల్సిన వారు తీవ్ర అసౌకర్యానికి గురైనట్లు తెలిపారు.ఇదే సమయంలో శ్రీకాళహస్తి పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆర్టీసీ బస్సులో నీళ్ల క్యాన్లను ఎక్కించి దాదాపు గంటపాటు బస్సును నిలిపివేయడం విమర్శలకు దారితీసింది. ఉదయం 9 గంటల నుంచి 9.59 గంటల వరకు బస్సు అక్కడే నిలిచి ఉండటాన్ని గమనించిన ప్రజలు, "ప్రయాణికులకు బస్సులు లేవంటున్నారు... మరి నీళ్ల క్యాన్ల కోసం ప్రత్యేకంగా బస్సులు ఎలా అందుబాటులోకి వస్తున్నాయి?" అంటూ ప్రశ్నిస్తున్నారు. ప్రజా రవాణా కోసం నడవాల్సిన బస్సులను ఇతర అవసరాలకు వినియోగించడం వల్ల సామాన్య ప్రయాణికులే నష్టపోతున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే బస్సుల కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో అధికారుల వ్యవహార శైలి మరింత అసంతృప్తికి దారితీస్తోందని చెబుతున్నారు.గతంలో కూడా మహిళా ప్రయాణికులను బస్సు నుంచి దింపేసిన ఘటన ఈ డిపో పరిధిలోనే చోటుచేసుకుందని స్థానికులు గుర్తుచేస్తున్నారు. దీంతో శ్రీకాళహస్తి డిపో నిర్వహణపై ప్రయాణికుల్లో తీవ్ర అసహనం నెలకొంది.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజా రవాణా సేవలను మెరుగుపరచాలని పదేపదే సూచిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితులు మారడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. బస్సుల కొరతతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న వేళ ఆర్టీసీ వాహనాలను ఇతర పనులకు వినియోగిస్తున్న అధికారులపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.ఈ విషయమై ఆర్టీసీ డీఎంను వివరణ కోరగా, "డిపో పరిధిలో మెడికల్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. వాటి అవసరాల కోసమే నీళ్లను తరలించాం" అని తెలిపారు. అయితే నీళ్లను తరలిస్తున్న సిబ్బంది మాత్రం "ప్రతిరోజూ ఆర్టీసీ బస్సులోనే నీళ్ల క్యాన్లను తీసుకువెళ్తుంటాం" అని చెప్పడం గమనార్హం.

# జాతీయ రహదారిపై గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

వివరములు తెలిసినవారు క్రింది నెంబర్ కు ఫోన్ చేయగలరు:

9440700006(సీఐ )94407 96346, (ఎస్ఐ )





?మనుబోలు, స్వర్ణ సాగరం :

మండల పరిధిలోని కొండూరు సత్రం పవర్ గ్రిడ్ సమీపంలో బుధవారం ఉదయం జాతీయ రహదారిపై ఒక గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని పోలీసులు కనుగొన్నారు. రోడ్డు ప్రమాదమా లేక మరేదైనా కారణమా అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు.? పోలీసుల కథనం ప్రకారం.. మృతి చెందిన వ్యక్తి వయస్సు సుమారు 30 నుంచి 40 ఏళ్ల మధ్య ఉంటుందని అంచనా. జాతీయ రహదారి దాటుతున్న సమయంలో ప్రమాదవశాత్తు డివైడర్‌ను తట్టుకుని పక్కనే ఉన్న రాయిపై పడిపోవడంతో తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మృతి చెంది ఉంటారని భావిస్తున్నారు.?ముదురు ఆకుపచ్చ రంగు టీషర్ట్, వక్కచాయ గీతలు కలిగిన షార్ట్ ధరించి ఉన్నాడు.??సమాచారం అందుకున్న వెంటనే సీఐ వెంకటరావు, ఎస్ఐ శివ రాకేష్ సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడు ఎవరనేది ఇంకా గుర్తించాల్సి ఉందని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.?ఎవరైనా ఈ ఆనవాళ్లు కలిగిన వ్యక్తి గురించి తెలిస్తే మనుబోలు పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని అధికారులు కోరారు.

# కిశోర బాలికలకు అవగాహన



పెళ్లకూరు స్వర్ణసాగరం మే 8.

మండలంలోని చిల్లకూరు గ్రామం అంగన్వాడి కేంద్రం నందు శుక్రవారం ఐసిడిఎస్ సూపర్వైజర్ సాయి లక్ష్మి కిషోర బాలికలకు శరీరంలో వచ్చే మార్పులపై అవగాహన కల్పించారు. రుతుక్రమ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి తెలియజేశారు. అంగన్వాడి కేంద్రం నుండి సరఫరా చేసే పౌష్టిక ఆహారాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వెల్లడించారు. కిశోర బాలికలకు మంచి పౌష్టికాహారం అందించేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్ మల్లమ్మ, కిశోర బాలికలు పాల్గొన్నారు.

# పోలీసులు దాడులు

పెళ్లకూరు స్వర్ణసాగరం మే 8.

పెళ్లకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో అనకవోలు గ్రామ శివారు ప్రాంతంలో శుక్రవారం సాయంత్రం జరుగుతున్న కోడి పందాలు స్థావరాలపై పోలీసులు దాడులు నిర్వహించారు. కోడి పందాలు జరుగుతున్న విషయమై ముందస్తు సమాచారంతో పోలీసులు దాడులు చేపట్టారు. పోలీసుల దాడుల్లో ముగ్గురు జూదరులను అదుపులోకి తీసుకుని 1300 రూపాయలు, మూడు బైకులు, మూడు సెల్ ఫోన్లు, మూడు పందెం కోళ్లను స్వాధీన పరచుకోవడమైనది. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# దత్తత గ్రామం కల్లిపూడికి విద్యుత్ వెలుగులు,

### రిషిత రెడ్డి చొరవతో అభివృద్ధి పరుగులు -- మూడు లైన్లో ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు,

స్వర్ణసాగరం –తొట్టంబేడు,



తొట్టంబేడు మండలంలోని కల్లిపూడి గ్రామం అభివృద్ధి బాటలో దూసుకెళ్తోంది. స్థానిక ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి గ్రామాన్ని దత్తత తీసుకున్న తర్వాత పలు మౌలిక వసతుల అభివృద్ధి కార్యక్రమాలు వేగం పుంజుకున్నాయి.గ్రామ ప్రజలకు నిరంతర, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామని ఏపీ ఎస్పీడీసీఎల్ ఏఈ బాలాజీ తెలిపారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి చొరవతో, ఏడీఈ సుధాకర్ ఆదేశాలు, మండల అధ్యక్షుడు మునిరాజు నాయుడు సూచనల మేరకు విద్యుత్ వ్యవస్థను పూర్తిగా బలోపేతం చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఇందులో భాగంగా గ్రామంలో ఉన్న సింగిల్ ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్లను తొలగించి, మూడు 63 కేవీ మూడు లైన్ల ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే పాత విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్త 9.1 మీటర్ల పీఎస్‌సీసీ పోల్స్ ఏర్పాటు పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు.ఈ పనులు పూర్తయిన అనంతరం గ్రామంలో విద్యుత్ అంతరాయాలు తగ్గి, వ్యవసాయం, గృహ వినియోగానికి మెరుగైన విద్యుత్ సరఫరా అందుబాటులోకి వస్తుందని అధికారులు తెలిపారు.

## కిషోర్ వికాసం సమ్మర్ స్పెషల్ క్యాంపియన్




పూతలపట్టు స్వర్ణ సాగరం మే 8

పూతలపట్టు మండలం తలపుల పల్లె గ్రామంలో కిశోరి వికాసం సమ్మర్ స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహించడం జరిగింది. ఐరాల సిడిపిఓ నిర్మల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. యుక్త వయసు బాలికలకు అనీమియా గురించి అవగాహన కల్పించడం అయినది. ఐరన్ శరీరంలో తగినంత లేనప్పుడు అనీమియా వస్తుంది. ఐరన్ ఎక్కువగా ఆకుకూరలు, గుడ్లు, మాంసం, సిట్రస్ పండ్లలో ఉంటుంది. కావున కిషోరి బాలికలు రక్తహీనత బారిన పడకుండా పౌష్టికాహారం తీసుకోవాలి. అలాగే పరిశుభ్రంగా ఉండాలని తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ భారతి అంగన్వాడి కార్యకర్తలు వసంత, స్వప్న, ఏఎన్ఎం లు ఎం ఎల్ హెచ్ పి ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## ఫ్రైడే డ్రై డే ని తనిఖీ చేసి వడదెబ్బను తేలిక తీసుకోవద్దని ప్రజలకు అవగాహన కార్య క్రమం



పూతలపట్టు స్వర్ణ సాగరం ఏప్రిల్ 8

పూతలపట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ పోలవరం సచివాలయం వెంకటరామాపురం గ్రామం లో జరుగు ఫ్రైడే డ్రై డే ని తనిఖీ సేసి ప్రజలకు వడదెబ్బ ను తేలికగా తీసుకోవద్దని చాలా మంది నీరసం డెహైడ్రెషన్ అనుకుంటారు కానీ ఇది మెదడు గుండె కిడ్నీ పై అత్యవసర ప్రభావం సూపుతుందని వెంటనే చికిత్స సెంచకుంటే ప్రాణాపాయం సంభావిస్తుంది తెలిపారు అందువల్ల ఎవరు ఎట్టి పరిస్థితి లల్లో కూడా 10 గంటల పైన 4 గంటల వరకు ఎండలో తిరుగరాదని తెలిపారు నీరసం తలతిరగడం వికారం తరవాత గందరగోళం మాట తడబడుతూ ఫీట్స్ లక్షణాలు కనపడతాయని వెంటనే ఆసుపత్రి కి వెళ్లి చికిత్స తీసుకోవాలని తెలిపారు ఓ ఆర్ ఎస్ పాకెట్స్ ఆరోగ్య కార్యకర్త ఆశ కార్యకర్తలు అంగన్వాడీ దగ్గర ఎప్పుడు అందుబాటులో ఉంటాయని వాటిని ఉపయోగించి కొంత ఉపశమనం పొందాలని తెలిపారు ముఖ్యం గ వృద్ధులు చిన్నారులు గర్భిణీ స్త్రీ లు ఆరోగ్య సమస్యలు ఉన్నవారు ఎండకు తిరగరాదని చల్లని ప్రదేశం లో నే ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమం లో ఆరోగ్య కార్యకర్త శిల్ప ఆశలు తేజోవతి శాంతమ్మ ప్రజలు పాల్గొన్నారు

## కిషోర బాలికల వికాసానికి ప్రత్యేక శిక్షణలు,

చిట్టత్తూరులో 'కిషోరి వికాసం' ప్రారంభం ఆరోగ్యం, విద్య, చట్టాలపై అవగాహన,



స్వర్ణసాగరం –తొట్టంబేడు,

కిషోర బాలికల్లో చైతన్యం, ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు శ్రీకాళహస్తి ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో తొట్టంబేడు మండలంలోని చిట్టత్తూరు గ్రామంలో 'కిషోరి వికాసం' కార్యక్రమాన్ని ప్రారంభించారు. శ్రీకాళహస్తి ఐసీడీఎస్ సీడీపీవో శాంతి దుర్గా ఆదేశాల మేరకు అంగన్వాడి సూపర్వైజర్ టి. మారియమ్మ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బాలికల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం వేసవి సెలవుల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. జూన్ 12 వరకు ప్రతి మంగళవారం, శుక్రవారం గ్రామస్థాయిలోని అన్ని అంగన్వాడి కేంద్రాల్లో కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.కిషోర బాలికలకు విద్య ప్రాధాన్యత, పోక్సో చట్టం, బాల్య వివాహాల నివారణ, ఆర్థిక సాధికారత, పోషకాహారం, వ్యక్తిగత పరిశుభ్రత, జీవన నైపుణ్యాలు, రుతుక్రమ పరిశుభ్రత, రక్తహీనత నివారణ వంటి అంశాలపై దశలవారీగా శిక్షణలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ మంజుల, కార్యకర్తలు వాణి, సిద్ధమ్మతో పాటు పలువురు కిషోర బాలికలు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా శ్రీ సీతా రామ కళ్యాణం. గ్రామోత్సవం.

**శ్రీ సీతారామ స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించిన సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి.**

మనుబోలు, స్వర్ణ సాగరం :

మండలంలోని అక్కంపేట గ్రామంలో శుక్రవారం శ్రీ కోదండరామ స్వామి దేవాలయంలో కన్నుల పండుగ శ్రీ సీతారామ కళ్యాణోత్సవం నిర్వహించారు. ఇక్కడ దేవాలయం నిర్మించే ఐదు సంవత్సరాలు పూర్తయిని సందర్భంగా శ్రీ కోదండరామస్వామి దేవాలయంలో శుక్రవారం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. శుక్రవారం ఉదయం అభిషేకాలు ప్రత్యేక పూజలు జట్ల కొండూరు నీటి సంఘ అధ్యక్షులుఏలూరు కోదండరామిరెడ్డి. అరుణమ్మ దంపతులు నిర్వహించారు. సాయంత్రం శ్రీ సీతారామ సమేత స్వామి వారి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ కమిటీ. భక్తుల విజ్ఞప్తి మేరకు సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వచ్చి పట్టు వస్త్రాలను స్వామివారికి సమర్పించారు.పూల అలంకరణ కొండు పాలెం వాస్తవ్యులు ప్రముఖ కాంట్రాక్టర్ మెట్టు రవీందర్ రెడ్డి రజినమ్మ దంపతులు పూలఅలంకరణ దాతలు గా



వ్యవహరించారు. శ్రీ సీతారామస్వామి దేవాలయం. స్వామి వారి కళ్యాణం విద్యుత్ దీపాల అలంకరణ ఎన్నారై ఎస్కేఅమిర్ భాష దాతగా వ్యవహరించారు. అర్చకులు నారాయణస్వామి కుచ్చర్లపాటి శివయ్య స్వామి. కుచ్చర్లపాటి వెంకటేశ్వర్లు. రాయసం వెంకటేశ్వర్లు సమక్షంలో శ్రీ సీతారామ కళ్యాణం వైభవంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు సీతారామ కళ్యాణం వీక్షించారు. కొండు



పాలెం వాస్తవ్యులు చిట్టమూరు నర్సారెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కళ్యాణ అనంతరం శ్రీ సీతారామస్వామి గ్రామోత్సవం గ్రామంలో సందడిగా జరిగింది. తప్పెట్లు తాళాలు. మంగలి మేళం. బాణాసంచా శబ్దాలతో రామోత్సవం గ్రామంలో సందడిగా నిర్వహించారు. గ్రామ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ కోదండరామస్వామి తిరునాళ్లు ఘనంగా జరిగాయి.

# సంక్షేమం--పెట్టుబడుల్లో ఏపీ దూసుకెళ్తోంది,

**ప్రజా సంకల్పాల సాధనలో చంద్రబాబు ప్రభుత్వం విజయవంతం,**

**సూపర్ సిక్స్ నుంచి భారీ పెట్టుబడుల వరకు ఎన్డీయే పాలనపై టీడీపీ నేతల ప్రశంసలు,**

స్వర్ణసాగరం– శ్రీకాళహస్తి,

సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాలు, పెట్టుబడుల ఆకర్షణలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని ముందంజలో నిలిపిందని శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం పాలన సాగిస్తోందని కొనియాడారు.సూపర్ సిక్స్ హామీల అమలులో భాగంగా "తల్లికి వందనం" పథకం ద్వారా 67.27 లక్షల మంది విద్యార్థులకు రూ.10,090 కోట్ల ఆర్థిక సాయం అందించిందని తెలిపారు. అలాగే స్త్రీ శక్తి, దివ్యాంగ శక్తి, దీపం–2 వంటి పథకాల ద్వారా కోట్లాది కుటుంబాలకు లబ్ధి చేకూరిందన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద 46 లక్షల మంది రైతులకు మూడు విడతల్లో రూ.8,985 కోట్లు జమ చేశారని, ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కోసం రూ.63 వేల కోట్లకు పైగా వ్యయం చేసి ప్రభుత్వం సంక్షేమంపై నిబద్ధతను చాటుకుందని వెల్లడించారు.రాష్ట్రాన్ని పెట్టుబడులకు అనువైన గమ్యస్థానంగా తీర్చిదిద్దుతూ జాతీయ, అంతర్జాతీయ పారిశ్రామికవేత్తలను ఆకర్షించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాలు పెట్టుబడుల కేంద్రాలుగా ఎదుగుతుండగా, విశాఖపట్నం ఐటీ రంగానికి ప్రధాన కేంద్రంగా మారుతోందని తెలిపారు. పరిశ్రమల అభివృద్ధికి 28 కొత్త



పాలసీలు తీసుకువచ్చి, దేశంలో తొలిసారిగా ఎస్క్రో ఖాతాల విధానాన్ని ప్రవేశపెట్టిందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా వచ్చిన పెట్టుబడుల్లో 25.3 శాతం ఆంధ్రప్రదేశ్‌కు రావడం ప్రభుత్వం తీసుకున్న సంస్కరణల ఫలితమని అన్నారు.సీఐఐ సమ్మిట్ ద్వారా రూ.11.38 లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించిన 538 ఒప్పందాలు కుదిరాయని, దాదాపు 13.95 లక్షల ఉద్యోగాలకు మార్గం సుగమమైందని తెలిపారు. అలాగే 17 ఎస్ ఐ పి బి సమావేశాల ద్వారా భారీ స్థాయిలో పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు రాష్ట్రానికి లభించాయని వెల్లడించారు.రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటుతో "వన్ ఫ్యామిలీ––వన్ ఎంటర్‌ప్రెన్యూర్" లక్ష్యాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, బీసీ విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం. ఉమేష్ రావు, తంగేళ్లపాలెం పీఏసీఎస్ ఛైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్, మాజీ బ్యాంకు ఛైర్మన్ డీవీ నారాయణ, వజ్రం కిషోర్, కోట చంద్రశేఖర్, చాంద్ బాషా, గాజుల భగత్, గంగనపల్లి రమేష్, సులేమాన్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## గొడుగు చింత గ్రామంలో పల్లెనిద్ర సిఐ గోపి



పూతలపట్టు స్వర్ణ సాగరం మే 8

పూతలపట్టు మండలం గొడుగు చింత గ్రామము నందు శుక్రవారం పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా పూతలపట్టు సిఐ గోపి మాట్లాడుతూ ఇందులో భాగంగా ధైర్య–స్పర్శ , మహిళలు చిన్నపిల్లలు పట్ల జరిగే నేరాలు, సైబర్ క్రైమ్స్, మాదకద్రవ్యాల వినియోగం మరియు దాని వలన కలిగే నష్టాలు, బాల్య వివాహాలు, రోడ్డు ప్రమాదాలు, సీసీ కెమెరాలు యొక్క ఉపయోగం మరియు పోలీసులు– ప్రజల మధ్య స్నేహపూర్వకమైన సంబంధములు పైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమమునందు సుమారు 80 మంది గ్రామస్తులు పాల్గొన్నారు

## సంతలో సేవల సందడి,

ప్రెస్ క్లబ్––ఎంజీఎం ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన,

150 మందికి ఆరోగ్య పరీక్షలు.. నిపుణుల వైద్య సూచనలు,



స్వర్ణసాగరం –శ్రీకాళహస్తి,

ప్రపంచ ఇండియన్ రెడ్ క్రాస్ డే సందర్భంగా శ్రీకాళహస్తి మార్కెట్ యార్డులో శుక్రవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం ప్రజల ఆదరణతో విజయవంతమైంది. శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్, ఎంజీఎం హాస్పిటల్స్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో సంతకు వచ్చిన ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. దాదాపు 150 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన సూచనలు, సలహాలు అందించారు.గుండె, ఎముకలు, స్త్రీరోగాలు, చిన్నపిల్లల వైద్యం, జనరల్ సర్జరీ విభాగాలకు చెందిన నిపుణులైన వైద్యులు రోగులను పరీక్షించి ఆరోగ్య సూచనలు ఇచ్చారు. గతంలో కూడా ప్రెస్ క్లబ్––ఎంజీఎం ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ప్రెస్ క్లబ్ సభ్యులు, ఎంజీఎం యాజమాన్యాన్ని మార్కెట్ యార్డ్ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు అభినందించారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే ఆలోచనలకు అనుగుణంగా ఇటువంటి కార్యక్రమాలు కొనసాగడం అభినందనీయమన్నారు.ఈ సందర్భంగా ఎంజీఎం హాస్పిటల్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ వివేక్ చైతన్య మాట్లాడుతూ.. ప్రస్తుతం ఎండలు తీవ్రంగా ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఓఆర్ఎస్, చల్లని పానీయాలు తీసుకుంటూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ఎంజీఎం హాస్పిటల్స్‌లో 24 గంటల వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని చెప్పారు.

## పట్టణ పురవీధుల్లో మిరియాల బాబా గౌసియా ఆశ్రమ 67 వ గంధోత్సవం

హిందూ ముస్లిం ఐక్యతకు చిహ్నం అన్న పీఠాధిపతి ఖ్వాజా జుబేర్ హయాత్ ఖాదరీ

రేణిగుంట స్వర్ణ సాగరం మే 08



మిరియాల బాబా గౌసియా ఆశ్రమం లో 67వ వార్షిక ఉరుసు చందన మహోత్సవాన్ని పురస్కరించుకొని మిరియాల బాబా ప్రియ శిష్యుడైన రేణిగుంట ఎల్లమ్మ గుడి ధర్మకర్త కీ.శే.పూల దాము రెడ్డి వారి ఇంటి నుండి ఆశ్రమానికి చేర్చిన చందనాన్ని ఆశ్రమ పీఠాధిపతి, ఆం. ప్ర స్టేట్ మషాయక్ అసోసియేషన్ తిరుపతి జిల్లా కార్యదర్శి హజరత్ ఖ్వాజా జుబేర్ హయత్ ఖాదరీ స్వీకరించి ఫాతెహా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం చందనాన్ని ఫకీర్ల భక్తి విన్యాసాలు, భక్తి గీతాలాపనల తో అశేష భక్త జనసమూహం నడుమ రేణిగుంట పురవీధుల్లో ఊరగించారు. అట్టి ఊరేగించి ఆశ్రమానికి చేరిన చందనాన్ని మత గురువులైన తిరుపతి ఖాదరీయా పీఠాధిపతి సయ్యద్ షఫీ అహ్మద్ ఖాధరీ, రేణిగుంట గౌసియా ఆశ్రమ పీఠాధిపతి ఖ్వాజా జుబేర్ హయాత్ ఖాదరీ అధ్యక్షతన ఫాతెహా కార్యక్రమాన్ని అత్యంత భక్తి పారవశ్యం తో నిర్వహించి దర్గా కి చందనాన్ని అర్పించి అనంతరం చందన ప్రసాదాన్ని విచ్చేసిన అశేష భక్తులకు పంచి పెట్టారు. దస్తగిరి స్వామి పేరిట వండిన అన్న ప్రసాదాన్ని సుమారు 1500 పైన భక్తులకు వితరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వాసులతో పాటు పక్కా రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ నుండి భక్తులు తమ మొక్కలు చెల్లించుటకు విచ్చేసారు. పీఠాధిపతి ఖ్వాజా జుబేర్ హయాత్ ఖాదరీ విచ్చేసిన పట్టణ సాయి బాబా గుడి నిర్వాహకులను, భక్తులను ఉరుసు కార్యక్రమానికి ఆహ్వానించి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక ఫాతెహా నిర్వహించి అనంతరం గంధమును ఊరేగింపు గావించారు.

## కిషోరి బాలికలకు చైతన్య బాట,

కేవీబీ పురంలో 'కిషోరి వికాసం' ప్రారంభం –– విద్య, ఆరోగ్యం, భద్రతపై అవగాహన,

స్వర్ణసాగరం – కే వి బి పురం,



సత్యవేడు నియోజకవర్గంలోని పిచ్చాటూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని కేవీబీ పురం మండలం కోవనూరు గ్రామంలో 'కిషోరి వికాసం' కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. సత్యవేడు ఐసీడీఎస్ సీడీపీఓ సౌభాగ్యమ్మ ఆదేశాల మేరకు సూపర్వైజర్లు కే. రాజేశ్వరి, బి. కల్పలత ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కిషోర బాలికల్లో అవగాహన, ఆత్మవిశ్వాసం పెంపొందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం వేసవి సెలవుల్లో మే 1 నుంచి జూన్ 9 వరకు ప్రతి మంగళవారం, శుక్రవారం గ్రామ స్థాయిలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో 'కిషోరి వికాసం' కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ శిక్షణ కార్యక్రమాల్లో విద్యా ప్రాముఖ్యత, పోక్సో చట్టం, బాల్య వివాహాల నివారణ, ఆర్థిక సాధికారత, పోషకాహారం, పరిశుభ్రత, జీవన నైపుణ్యాలు, రుతుక్రమ పరిశుభ్రత, రక్తహీనత నివారణ వంటి కీలక అంశాలపై దశలవారీగా అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గవాస్కర్, అంగన్వాడీ కార్యకర్తలు సుగుణ, ఈశ్వరమ్మ, కిషోరి బాలికలు తదితరులు పాల్గొన్నారు.